www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

మంగళవారం 26, నవంబర్ 2024 పేజీలు: 04



# పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ హవా

## కొలువుదీరిన నూతన చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం

- ముఖ్య అతిథులుగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- సంబరాల్లో మునిగిపోయిన గిరిజన బిడ్డలు
- కష్టపడ్డ వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా తోడుంటుంది..
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి






పాలకుర్తి, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 25:

**పాలకుర్తి చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా** నియమితులైన లావుడ్య మంజుల భాస్కర్, వైస్ చైర్మన్ అనుమూల మల్లారెడ్డి, మరియు మార్కెట్ కమిటీ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించి, శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసన సభ్యులు డా.రామచంద్రు నాయక్ తెలంగాణ రాష్ట్ర ట్రైకార్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మండల కేంద్రంలో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి మిగతా 2లో..

# తెలంగాణ సాంస్కృతిక సారథి ఛైర్మన్‌గా వెన్నెల బాధ్యతల స్వీకరణ


- వెన్నెల సారథ్యంలో సంస్కృతిక ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటుతం
- వివిధ సంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి జూపల్లి కృష్ణారావు, టిపిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ప్రొఫెసర్ కోదండరామ్, ఏపూరి సోమన్న, ఎమ్మెల్సీ అశోక్

వివరాలు 02లో..









# పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ శ్రేణుల హవా









(మొదటిపేజీ తరువాయి..)

గిరిజన సాంప్రదాయాలతో నృత్యాలు చేసినా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ..పార్టీలో కష్ట పడేవారికి తగిన గుర్తిపు ఉంటుంది అని, నూతనంగా నియమితులైన సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.. రైతులతో సమన్వయంతో ముందుకు సాగి వారి సమస్యలు పరిష్కరించి, రైతుల ఆర్థిక అభివృద్ధికి పాటుపడలని తెలిపారు.మార్కెట్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించి, దళారుల వ్యవస్థ లేకుండా చేయాలనీ అనీ, రైతును రాజుగా మార్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు..చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుబంధు సర్కార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన నిలిచింది.. కొడకండ్ల వ్యవసాయ కమిటీని ఆదర్శవంతంగా తీర్చిదితున్నానని తెలిపారు.బీఆర్ఎస్ విధ్వస%శీ% పాలనా నుండి రాష్ట్ర%శీ% ఇప్పుడుప్పుడే వికాసం వైపు పయాణిస్తుందని తెలిపారు ఈ సమావేశంలో మాజీ ఎంపీ రవీందర్ నాయక్,డా.లక్ష్మి నారాయణ, నియోజకవర్గ నాయకులు,బ్లాక్ మండల పార్టీ అధ్యక్షులు,యూత్ నాయకులు,రైతులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతిక సారథి చైర్మన్‌గా వెన్నెల బాధ్యతల స్వీకరణ

**ఫోకస్ న్యూస్, (సికింద్రాబాద్ కంటోన్మెంట్)-నవంబర్ 25:**

తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్ పర్సన్‌గా డాక్టర్ వెన్నెల గద్దర్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం మాదాపూర్‌లోని సాంస్కృతిక సారథి కార్యాలయంలో జరిగిన కార్యక్రమానికి పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్సీలు పట్నం మహేందర్ రెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, సినీ నటుడు ఆర్, నారాయణ మూర్తి, విమల గద్దర్, భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు డా.మామిడి హరికృష్ణ, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం కల్పించడంతో పాటు సమాజాన్ని జాగృతం చేయడంలో వెన్నెల సారథ్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి కృషి చేయాలని అన్నారు. ప్రజలను చైతన్యవంతం చేయడంతో పాటు తెలంగాణ సాంస్కృతిక ఔనత్యాన్ని ఇనుమడించే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. డా.వెన్నెల నేతృత్వంలో తెలంగాణ సాంస్కృతిక సారథి మరింత బలోపేతం కావాలని అకాంక్షించారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజా గాయకుడు గద్దర్ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ కోసం అహర్నిషలు కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తుందని అన్నారు. గద్దర్ అడుగుజాడల్లో నడుస్తున్న ఆయన కూతురు డా. వెన్నెలను సాంస్కృతిక కళా సారథి చైర్ పర్సన్‌గా నియమించి.. సముచిత స్థానం కల్పించారని తెలిపారు.

డా.వెన్నెల సారథ్యంలోని తెలంగాణ సాంస్కృతిక సారథి మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఆట, పాటకు ఆదరణ దక్కలేదని, కళాకారులకు సరైన గుర్తింపు దక్కలేదని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో కళాకారులందరికి సముచిత గౌరవం లభిస్తున్నందని వెల్లడించారు. వివిధ కళాకారుల సంస్కృతిక ఆటపాటలు ప్రజలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపూరి సోమన్న, రేలారే ప్రసాద్, ఎన్. వై.అశోక్, మధుప్రియ, తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మీసాల రుద్రమదేవి, కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ నేతలు, నంది కంటి రవి గౌరీ శంకర్ బాబురావు, అన్న నగర్ మురళి మారుతి గౌడ్, గద్దర్ అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలి

**కేసముద్రం(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 25**

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన సోమవారం కేసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ ఆఫీస్ ముందు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు..ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని, దేశ సంపదను, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటుపరం చేయకూడదని అన్నారు. రైతులకు నష్టం చేకూర్చే నల్ల చట్టాలను తక్షణమే విరమించుకోవాలని, కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, ఉపాధి హామీ కూలీలకు 200 ల రోజుల పని దినాలు



కల్పించాలని, రోజువారి కూలీ రూ. 600/ల రూపాయలు ఇవ్వాలని, నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కల్పించాలని, పెంచిన నిత్యవసరాల ధరలు తగ్గించాలని కేంద్ర, ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్రిపెల్లి మొగిలి జాటోత్ బిచ్చనాయక్ సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, రైతు సంఘం నాయకులు సోమారపు ఎల్లయ్య, ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల కట్టయ్య, ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు, బొమ్మగాని ఎల్లయ్య, మరియు కందల రంగయ్య తదితరులు పాల్గొన్నారు..



## భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో నిరసన

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) నవంబర్ 25**



సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు కావలి వీరేశం అధ్యక్షతన పటాన్చెరు నుండి ఇంద్రేశం మీదుగా పెద్ద కంచర్ల వరకు వెళ్ళు రోడ్డు ధ్వంసం అయిపోయి ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు ఆ యొక్క సమస్యపై మండల పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనివాస్ గుప్తా గారు యాత్ర కన్వీనర్ నర్సింగ్ రావు జిల్లా కార్యవర్గ సభ్యులు గడ్డ పుణ్యవతి అల్లం రాజరెడ్డి జిన్నారం మండల అధ్యక్షులు జగన్ రెడ్డి పటాన్చెరువు పట్టణ అధ్యక్షులు నరేష్ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి మండల ఉపాధ్యక్షులు ధనంజయ గౌడ్ మల్లేశం యాదవ్ బాలరాజ్ గౌడ్ సీనియర్ నాయకులు గణపతిరాజు ఎస్సీ మోర్చా అధ్యక్షులు సురేష్ బిక్షపతి కృష్ణ నాగరాజు పవన్ సీనియర్ నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జిలు అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది



## వనభోజనాల కార్యక్రమంలో పాల్గొన్న సీబీఎం ట్రస్ట్ చైర్మన్ చిక్కుడు అనురాధ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 25**

అచ్చంపేట పట్టణంలోని కార్తీక మాసం సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనభోజనాల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సతీమణి సిబిఎం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ చిక్కుడు అనురాధ పాల్గొనడం జరిగినది. స్థానిక మహిళలతో కలిసి ఆమె వనభోజనాలు చేశారు కార్తిక మాసాన్ని ప్రజలందరూ ఎంతో భక్తిశ్రద్ధలతో చేసుకోవడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా మహిళ కార్తీకమాసం ఎంతో భక్తి చదరాలతో ఎన్ని రకాలుగా సంతోషాలతో ఉండాలని ప్రతిరోజు ఉదయం సాయంత్రం వేళల్లో దీపారాధనలతో పూజలు నిర్వహిస్తారని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనడం జరిగినది.

## పలు అభివృద్ధి భూమి పూజ, శంకుస్థాపన, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 25**

లింగాల మండలం శ్రీరంగాపూర్ గ్రామంలో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవనానికి పూజ శంకుస్థాపన కార్యక్రమానికి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న అక్కడ నిర్మించబోయే నూతన గ్రామ పంచాయతీ భవనానికి గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ నల్లమల్ల ముద్దుబిడ్డ మన ప్రాంత వాసి అయిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మన ప్రాంతానికి ఎన్ని రకాలుగా అభివృద్ధి దిశాలో తీసుకెళ్తున్నారని అదేవిధంగా గత పాలకులు పేరుకు మాత్రమే గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేశారు కానీ ఎలాంటి అభివృద్ధికి జరగలేదని తెలియజేశారు అదేవిధంగా ఇందిరమ్మ రాజ్యం అంటేనే ప్రజా పాలనా అని ప్రజలకు ఏమి కావాలో ఆ ప్రజలు ఏ విధంగా అభివృద్ధి చెందాలు అనేది ఈ ప్రజా పాలనతోనే సాధ్యమవుతుందన్నారు ప్రజా ప్రభుత్వం అంటే ప్రజల పక్షాన్నే ఉండే ప్రభుత్వాన్నే ప్రజా ప్రభుత్వమంటారు తెలియజేశారు



### మల్టీ పర్పస్ బిల్డింగ్ ఓపెన్ చేసిన ఎమ్మెల్యే

ఎర్ర పెంట గ్రామపంచాయతీలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్మించిన మల్టీపర్పస్ బిల్డింగ్ ప్రారంభించడం జరిగినది. అదేవిధంగా గిరిజనుల యొక్క ప్రత్యేక ప్రణాళికలతో మన ప్రాంతంలో ఉన్నటువంటి ఐటీడీఏను బలోపేతానికి ఎన్ని రకాలుగా కృషి చేస్తానని తెలియజేశారు. మరియు ప్రభుత్వం నుంచి అందిస్తున్న పథకాలతో పాటు అన్ని రకాల వసతులను ఆదివాసి గిరిజనులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని దానితో పాటే ఆదివాసి గిరిజన విద్యార్థులు తన విద్యాభ్యాసాన్ని ముందుకు సాగించి మీ యొక్క లక్ష్యాన్ని చేరుకోవాలని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు కొత్త నాగేశ్వరరావు, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ నూతన భవన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఫులిమామిడి రాజు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ భామిని రఘుపతి ) నవంబర్ 25**



సంగారెడ్డి జిల్లా ఇస్మాల్ ఖాన్ పేట గ్రామంలోని ముదిరాజ్ సంఘం కందిగోని పాండి నెంబర్ 1 వారు నిర్మించినటువంటి నూతన భవన నిర్మాణ మరియు పూజా కార్యక్రమ మహోత్సవానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మరియు సంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులిమామిడి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని భవనాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పిట్టల రమేష్, మండల కన్వీనర్ గౌడిచెర్ల యాదయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు వడిగెపల్లి నాగరాజు, కార్యదర్శి ప్రభు, కోశాధికారి నీరుడి వెంకటేశం, సంఘ పెద్దలు గోనెరఘు, సత్తయ్య, వడిగేపల్లి యాదయ్య, నాగరాజు, బక్క యాదగిరి, వడ్ల పుష్పమ్మ, జనార్ధన్, సత్యనారాయణ, శ్రీనివాస్, ఆరూర్ అంజన్న మొదలగు వారు పాల్గొన్నారు.

## 28న మహబూబాబాద్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణ

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**మహబూబాబాద్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 25**

జిల్లా కేంద్రం లోని గిరిజన భవన్ లో నవంబర్ 28న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.బ్రహ్మచారీ ప్రత్యేక అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 28న రాష్ట్రం నుంచి జయ జయహే ప్రజా పాలన అనే కళా బృందం ప్రొఫెసర్.అలేఖ్య పంజాల, చైర్పర్సన్ సంగీత నాటక అకాడమీ, గారి సారథ్యంలో జిల్లాకు విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కు విచ్చేసే కళాబృందానికి అవసరమైన ఏర్పాట్లను చూడాలని, అదే విధంగా కార్యక్రమం నిర్వహించే చోట సీటింగ్ అరేంజ్ మెంట్స్, విఐపి గ్యాలరీ, ప్రెస్ గ్యాలరీ, ఎలక్ట్రిసిటీ, త్రాగునీరు, టాయి లెట్లు, వైద్య శిబిరాన్ని, ఫైర్ సేఫ్టీ ని, అవసరమైన బందోబస్ట్ ను తదితర ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.అలాగే జిల్లాలో నవంబర్ 19వ తేదీ నుండి డిసెంబర్ 7వ తేదీ వరకు ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల జిల్లా కళాయాత్ర మూడు బృందాలుగా ఏర్పడి ప్రతిరోజు ఉదయం సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు సంక్షేమ పథకాలపై ప్రచారం నిర్వహిస్తుందన్నారు.

ఈ కార్యక్రమానికి వచ్చే అతిధుల కోసం అని ఏర్పాట్లు పూర్తి చేసి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మధుసూదన్ రాజు, సి.పి.ఓ సుబ్బారావు, జిల్లా పౌరసంబంధాల అధికారి పి. రాజేంద్రప్రసాద్ జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేం కుమార్, డి.ఎం.సివిల్ సప్లై కృష్ణవేణి, జిల్లా వైద్యాధికారి డాక్టర్.జి.మురళీధర్, జిల్లా విద్యాధికారి డాక్టర్ ఎ.రవీందర్ రెడ్డి, ఇంటర్మీడియేట్ అధికారి మధు, మునిసిపల్ డి.ఈ ఉపేందర్, మహబూబాబాద్ తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మేమ్మా అధికారి మొయినుద్దీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏడు గుండ్ల దేవాలయం 37వ వార్షికోత్సవ వేడుకలు

**ఉదయం నుండి అమ్మవారికి అభిషేకం, చండీ హెూమం, అన్నదానం, లక్ష పుష్పార్చన**

**దేవాలయం ధర్మకర్తలు అల్లం మహేష్, అల్లం విష్ణు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు**





**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 25:**

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బోయినపల్లి లో ఉన్న శ్రీ దుర్గా మాత ఏడు గుండ్ల దేవాలయంలో 37వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో ఆలయ ఫౌండర్స్ అల్లం మహేష్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి అభిషేకం, చండీ హెూమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం చేసి సాయంకాలం లక్ష పుష్పార్చన కార్యక్రమాన్ని వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లం మహేష్, అల్లం విష్ణు మాట్లాడుతూ... ఈ ఆలయంలో అమ్మవారిని భక్తుల ఏమి కోరుకున్న అమ్మ ఆశీర్వదించి వారి కోరికలు నెరవేరుతాయని నమ్మకంతో వారు ఇక్కడికి విచ్చేస్తారని, తాము కూడా అభివృద్ధికి ప్రత్యేక వసతులు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు, వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**కంటోన్మెంట్ రెండో వార్డ్ లో యు పి హెచ్ సి, బస్తీ దవఖాన లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 25:**

డాక్టర్లు సమయానికి రాకుండా నిర్లక్ష్యం వహిస్తూ, వైద్య సేవలు సరైన రీతిలో అందడం లేదని స్థానికుల ఫిర్యాదు మేరకు కంటోన్మెంట్ వార్డు 2 లోని యూపీహెచ్సి, బస్తీ దవాఖానాల్లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఎమ్మెల్యేతో కలిసి కంటోన్మెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యాంసన్ రాజు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రుల్లో రోగులతో మాట్లాడి వైద్యం అందిస్తున్న తీరుపై ఎమ్మెల్యే అడిగి తెలుసుకోవడం జరిగింది. సిబ్బంది సమయానికి రాకుండా విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, ఎంతో గౌరవప్రదమైన వైద్య వృత్తిలో అలసత్వం వహించరాదని వైద్యులకు, సిబ్బందికి ఎమ్మెల్యేగారూ సూచించడం జరిగింది. రికార్డులను ఎప్పటికప్పుడు సరిచూసుకుని పేషేంట్లను ఇబ్బంది పెట్టకుండా వచ్చిన ప్రతీ ఒక్కరికి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని ఆదేశించారు.



## మరుగుదొడ్లకు డోర్స్ లేకుండా ఉండటం వల్ల విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ( నాగలిగిద్ద ) నవంబర్ 24**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ పట్టణము నాగల్గిద్ద మండలంలోని సక్రునాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో నిర్మించిన మారుగుదొడ్లకు డోర్స్ లేకుండా ఉండటం వల్ల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిర్భూమిలో మలమూత్ర విసర్జన వల్ల విద్యార్థులకు ప్రజలకు వ్యాధులు ప్రబలే అవకాశంతో పాటు పరిసరాలు కలుషితంగా మారుతున్నాయి అందువల్ల ఇట్టి విషయంలో గ్రామ పంచాయితీ వారు మరియు ప్రభుత్వం ఎటువంటి సహకారం అందించటం లేదు. పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలు మరియు పంచాయతీ వారు ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని ఇట్టి సమస్యను త్వరగా పరిష్కరించవలసిందిగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , ఉపాధ్యాయులు, ప్రజలు కోరుతున్నారు.

## జానకమ్మ రఘునాథ స్వామి వార్ల ఊరేగింపు

**ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహారావు**

**సోమవారం నుండి గుండం జాతర ఉత్సవాలు**



**ఫోకస్ న్యూస్ ప్రతినిధి సదశివపేట(టౌన్)నవంబర్ :25**

సదాశివపేట పట్టణంలోని మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి ఆలయం గుండం జాతర నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దైవ కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ పెద్దలు కులకర్ణి నరసింహారావు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నా మన్నారు. సోమవారం నాడు మాతృశ్రీ జానకమ్మ రఘునాథ స్వామి వార్ల ఉత్సవ విగ్రహాలు నరసింహారావు కులకర్ణి గృహం నుండి మొదలై గాంధీ చౌక్ మీదుగా సిద్ధాపూర్ గౌని గుండా గుండంబావి వరకు విగ్రహాలను ఊరేగింపుగా కోలాటాలతో భజన భక్తబృంద వారిచే భజనలు నిర్వహించుకుంటూ విగ్రహాలను తీసుకెళ్లారు. లఘున్యాసక పూర్వక రుద్రాభిషేకం 11 గంటలకు అనంతరం పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ 9 గంటల నుండి తెల్లవారులు సదాశివపేట భజన భక్త బృందం వారిచే కార్యక్రమాలు నిర్వహించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు..!!

**మహబూబాబాద్ నేటి ఫోకస్ ప్రతినిధి సైదులు నవంబర్ 25**



స్థానిక జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు ఆదర్శ పాఠశాల 7గురు విద్యార్థులు వివిధ క్రీడలలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. వారిలో సబ్ జూనియర్ అథ్లెటిక్స్ జిల్లా స్థాయి పోటీలలో లాంగ్ జంప్ లో బి. ప్రణయ్ ప్రథమ స్థానం, లాంగ్ జంప్ 600 మీటర్స్ లో బి. విష్ణు ద్వితీయ స్థానం సాధించి మంచిర్యాలలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ జిల్లా స్థాయి క్రీడలలో అనంతారం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మహబూబాబాద్ బీసీ హాస్టల్ నుంచి జిల్లాస్థాయి క్రీడలలో పాల్గొని కబడ్డీలో ప్రథమ స్థానం, ఖోఖో లో ద్వితీయ స్థానం సాధించి 5 గురు విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు అని ప్రిన్సిపాల్ జి. ఉపేందర్ రావు తెలిపారు. కబడ్డీలో బి. చరణ్, ఎం. వెంకట సాయి, ఈ ప్రేమ్ చంద్,ఖోఖో లో బి. విష్ణు, బి. రాజా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు, ఫిజికల్ డైరెక్టర్ సింధు వర్మ మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## వెంకటలక్ష్మి పార్థివా దేహానికి నివాళు లర్పించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్**



రాయపర్తి మండలం ఊకల్ గ్రామానికి చెందిన, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,రాయపర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (%ాూాజూ%) అధ్యక్షులు కుందూరు రామచంద్రా రెడ్డి సతీమణి కుందూరు వెంకటలక్ష్మి సోమవారం రోజు హన్మకొండ లో వారి స్వగృహం లో గుండె పోటుతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు....

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదనపు గదులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ నవంబర్ 25**



అచ్చంపేట నియోజకవర్గంలో చరగొండా మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం అదనం గదుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ విచ్చేసి అదనపు గదుల నిర్మాణం కొరకై శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య సంక్షేమం కొరకై అధిక నిధులు కేటాయిస్తూ పాఠశాలల బలోపేతం మీ లక్ష్యంగా విద్యార్థులకు కావలసినటువంటి అన్ని రకాల వసతులు సమకూరుస్తుంది. గత కొద్ది రోజుల క్రితమే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు డైట్ మిర్చార్జీలు పెంచడం జరిగింది అన్నారు. అదేవిదంగా విద్యార్థులు అందరూ కూడా కష్టపడి చదువుతూ ప్రతి ఒక్కరు ఉన్నత లక్షలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ విద్యార్థులకు సూచించారు..

కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తామని హామీ ఇస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, గురువయ్య , విజేందర్, ప్రజా ప్రతినిధులు అధికారులు కేజీబీవీ అధికారులు సిబ్బంది స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు